ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 3 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6



# అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం

**మహిళలకు ఎలాంటి సమస్య లున్నా ఆదిలాబాద్ షీ టీం బృందాలను సంప్రదించాలి**

**మహిళలు కళాశాలలో, ఉద్యో గ స్థలాల్లో వేధింపులపై నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయాలి**

**షీ టీం ను సంప్రదించవలసిన నెంబర్ 8712659953**

**గత నెలలో జిల్లా వ్యాప్తంగా 34 అవగాహన కార్యక్రమాలు, 3 - ఈ పెట్టి కేసులు, 1 - ఎఫ్ఐ ఆర్ కేసు నమోదు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** అతివలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు 24 గంట లు అప్రమత్తంగా ఉంటూ అం దు బాటులో ఉండ నున్నట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపీఎస్ తెలియ జే శారు. మహిళలు, విద్యార్థిని ల కు ఉద్యోగస్థలాల్లో, కళాశాల లో ఎలాంటి సమస్యలున్నా, వేధింపులు ఉన్నా, జిల్లా షీ టీం బృందాలను సంప్రదించా లని తెలిపారు. షీ టీం బృందా లని సంప్రదించడానికి 24 గం టలు పని చేసేలా ఒక మొబైల్ నెంబర్ ను 8712659953 తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా లో గత నెలల నందు 34 అవగాహన కార్యక్రమాలు ని ర్వహించగా ఫిర్యాదులు అంది న వాటిలో మూడు ఈ పెట్టి కే సులు, మావల పోలీస్ స్టేషన్ లో ఒక ఎఫ్ఐఆర్ నమోదు చే యడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఈ ఐదుగురు సి బ్బంది జిల్లా వ్యాప్తంగా గల అ న్ని పాఠశాలలు కళాశాలలో ప్రతిరోజు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తూ విద్యార్థిని లకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై, మహిళలపై సైబర్ నేరా లు జరుగు పద్ధతులను, మహిళా చట్టాలపై, నూతన చట్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పర్చడం జరుగుతుందని తెలిపారు.

# అదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కి వాయుసేన గ్రీన్ సిగ్నల్

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు, తెలంగాణ ప్రజలందరి కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్ లో ఏర్పాటు చేయ తలపెట్టిన పౌర విమానా శ్రయానికి భారత వాయుసేన (ఐఏఎఫ్) అంగీకారం తెలిపిన ట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకుముందు మామునూర్ ఎయిర్ పోర్టుకు అనుమతులు సాధించిన తెలంగాణ ప్రభు త్వం ఇప్పుడు ఆదిలాబాద్ ఎ యిర్ పోర్ట్ కు భారత ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు సాధించడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆరు నెలల స్వ ల్పవ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సా ధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కి న ఫలితమని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అదిలాబాద్ విమా నాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందు బాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు (లేఖ సంఖ్య: 5608/ఎయిర్ పోర్ట్స్/2024, తేదీ: 18.12.2024) భారత వాయుసేన (ఐఏఎఫ్) వాయుసేన అధికారులు సు ముఖతవ్యక్తం చేయడంతో పాటు అక్కడ భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాన్ని పరిశీలి స్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. అంతేకాదు, తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేం దుకు కావాల్సిన అనుమతు లు మంజూరీ చేస్తున్నట్లు వా యుసేన అధికారులు లేఖ ద్వా రా తెలిపినట్టు ఆయన వివరిం చారు. ఈ విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి మరి యు ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా

..మిగతా 2లో

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**నాణ్యమైన విద్యను పొందండి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని గోడపత్రుల విడుదల**

2





# గిరిజన విద్యార్థులకు సదవకాశం

2

**ఉచితంగా ఇంటర్ ఐఐటి- జే ఈఈ శిక్షణ**

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**

# జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి





**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 2** బజార్హత్నూర్ మండలంలో జొన్న పంట చేతికి రావడంతో వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు బజార్హత్నూర్ మండలంలోని దాదాపు 5, 6వేల ఎకరాల్లో జొన్న పంట సాగయింది, పంట పూర్తి కాలం సమీపించడంతో రైతులకు పంట చేతికి వచ్చింది ఈ నైపథ్యంలో ప్రభుత్వం వెంటనే జొన్న కొనుగోలు సెంటర్ ను ఏర్పాటుచేసి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని బుధవారం 100 మంది రైతులతో కలిసి %వీ=ూ% ఆఫీస్ లో డిప్యూటీ తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇచ్చారు, ఒకవేళ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యకపోతే మళ్ళీ రైతులు అందరూ కలిసి ఆదిలాబాద్ కలెక్టర్ ముట్టడి కార్యక్రమం చేపడుతాం అని రైతులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

### నాణ్యమైన విద్యను పొందండి
### జిల్లా కలెక్టర్ రాజర్షి షా
### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చే రాలని గోడపత్రుల విడుదల



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థు లు ఇక ప్రభుత్వమే ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాలలోనే చేరా లని, అక్కడే విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య అం దుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చో డ ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా చేతుల మీదుగా త న క్యాంప్ కార్యాలయంలో వి డుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతూ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరి అర్హత అ నుభవజ్ఞులైనటువంటి అధ్యా పకుల సేవలను, ఇతర సౌక ర్యాలను వినియోగించు కోవా ల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభు త్వ కళాశాలలో నాణ్యమైన వి ద్యతోపాటు వివిధ పోటీ పరీ క్షలకు శిక్షణ ఇస్తున్నామని తె లిపారు. ఈ కార్యక్రమంలో ఐడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగీత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉట్నూరు ప్రిన్సిపాల్ ఈ ప్రతా ప్ సింగ్, ప్రభుత్వ డిగ్రీ కళాశా ల ఇచ్చోడ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, ప్రభుత్వ డిగ్రీ కళాశా ల ఆర్ట్స్ అండ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ జీ రఘు పాల్గొన్నా రు.

# అధికారులంతా క్షేత్రస్థాయిలో పని చేయాలి





### ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి
### పనుల విషయంలో జాప్యం వహిస్తే సహించేది లేదు
### త్రాగు నీటి సమస్యలను పరిష్కరించాలి
### ఉట్నూర్,ఇంద్రవెల్లి మండలాల అధికారులతో సమీక్ష సమావే శం
### నిర్వహించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు ఎ ప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఖానాపూర్ నియో జకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్ పీఎం ఆర్సి భవనంలో ఇంద్రవెల్లి, ఉ ట్నూర్ మండల తహసీల్దార్, ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ, పంచాయతీ కార్యద ర్శులు,అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో త్రాగునీటి, విద్యు త్, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, నూతన రేషన్ కార్డులు,రోడ్ల పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను గుర్తిం చి సమస్యల పరిష్కారానికి ప్ర త్యామ్నాయ మార్గాలను అను సరించాలన్నారు. అర్హుడైన ప్ర తి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయాలని,దళారుల హస్తం లేకుండా పకడ్బందిగా చర్యలు చేపట్టాలని అన్నారు. పలు చోట్ల ఇళ్లపై విద్యుత్ తీగలు ఉన్నాయని,వాటిని తొలిగించి మరో చోటికి మా ర్చాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను సుంద రంగా తీర్చదిద్దడానికి అభివృ ద్ధి పనులను చేపడుతోందని, పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, జా ప్యం వహిస్తే సహించేది లేదనీ హెచ్చరించారు. ఫ్లోరైడ్ ఉన్న గ్రామాల్లో మంచి నీటిని అం దించాలని సూచించారు. అన్ని గ్రామాల్లోని నీటిని సేకరించి త నకు ఇవ్వాలని, ఆ నీటిని పరీ క్షలు నిర్వహిస్తామని తెలి పా రు. ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా మెలుగుతూ వి ద్యుత్ ను పొదుపుగా వాడాల ని అన్నారు. వేసవి కాలంలో గ్రామాల్లో నీటి సమస్యలు తలె త్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేష న్ కార్డు ఉన్న వారికి సన్న బి య్యం పంపిణీ చేస్తోందని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి,ఉట్నూర్ మండలాల తహసిల్దార్, పంచాయతీ రాజ్ డిఈ, ఏఈ, మిషన్ భగీరథ డి ఈ, ఏఈ, విద్యుత్ శాఖ డిఈ, ఏఈ, జేఈ, పంచాయతీ కార్య దర్శులు,అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ ఎయిర్ పోర్ట్కి వాయుసేన గ్రీన్ సిగ్నల్

**మొదటి పేజీ తరువాయి...**

ఒక జాయింట్ యూజర్ ఎ యిర్ఫీల్డ్ గా అభివృద్ధి చేయా లని వాయుసేన సూచించిన ట్లు తెలిపిన మంత్రి పౌర వి మానాల రాకపోకలకు అను వుగా రన్వే పునర్నిర్మాణం చేయడం, పౌర టర్మినల్ ఏ ర్పాటు, ఎయిర్క్రాఫ్ట్ ఎప్రాన్ (విమానాలు నిల్పోవడానికి, మలుపులు తిరగడానికి మరి యు ఇతర విమానయాన కా ర్యకలాపాలకు ఉపయోగించే నిర్దిష్ట ప్రాంతం) వంటి ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పనులు చే యాల్సి ఉందని ఆయన తెలి పారు. ఇందుకు అవసరమైన భూమిని ఎయిర్పోర్ట్స్ అథారి టీ ఆఫ్ ఇండియా (ఎఎఐ)కు సమకూర్చుకోవాలని వాయు సేన అధికారులు లేఖలో సూ చించినట్టు మంత్రి తెలియజే శారు. అంతేకాదు, ఎయిర్ పోర్ట్ కు అవసరమైన అన్ని అనుమతులు పొందేందుకు ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిటెయిల్డ్ ప్రపోజ ల్స్ ను భారత వాయుసేనకు సమర్పించాలని కోరి నందున అందుకు సంబంధించిన తదు పరి కార్యాచరణను అధికారు లతో సమీక్షిస్తున్నామని, అతి త్వరలోనే అన్ని వివరాలతో కూడిన నివేదికను రూపొందిం చి కేంద్రానికి, సంబంధిత విభా గాలకు సమర్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలి పారు.తెలంగాణలో మొన్న మామునూర్, నేడు ఆదిలాబా ద్ ఎయిర్ పోర్టులకు అనుమ తుల మంజూరీలో సహకరిస్తు న్న ప్రధాని నరేంద్ర మోదీ కి, కేం ద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కి, రాష్ట్రంలో ఏయి ర్ పోర్ట్ ల ఏర్పాటుకు అండగా నిల బడుతున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మం త్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ న్యవాదాలు తెలిపారు.

# గిరిజన విద్యార్థులకు సదవకాశం

### ఉచితంగా ఇంటర్ ఐఐటి- జే ఈఈ శిక్షణ

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని గిరిజన విద్యార్థులకు సదవ కాశం లభించింది. ఈ మేరకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖు ష్బూ గుప్త గిరిజన విద్యార్థుల కు శుభ వార్త చెప్పారు. ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులంలో ప్రస్తుతం పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థి ని-విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరంలో కార్పొరేట్ కళా శాలలో ఉచితంగా ఇంటర్ ఎం పీ.సీ తో పాటు ఐఐటి-జేఈఈ శిక్షణ సౌకర్యాన్ని కల్పించాలని ఈ మేరకు ఐటిడిఏ పి.ఓ ఖు ష్బు గుప్తా ఈ క్రింది వివరాల ను వెల్లడించారు.2024 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన గిరిజన విద్యా ర్థులు దరఖాస్తు చేసుకోవడాని కి అర్హులని పేర్కొన్నారు.ఆసక్తి అర్హత కలిగిన గిరిజన విద్యార్థు లు తమ పాఠశాల ప్రధానోపా ధ్యాయుల నుంచి దరఖాస్తు ఫారం ను తీసుకొని పూర్తి చేసి తేదీ 04.04.2025 సాయంత్రం 5 గంటల వరకు ఉట్నూర్ లో ని గిరిజన సంక్షేమ శాఖ డి.డి కార్యాలయంలో/ అకాడమిక్ మానిటరింగ్ పీ.ఎం. ఆర్సి (పిఎం ఆర్ సి), కే బి కాంప్లెక్స్ ఉట్నూర్ %డ% ఐటిడిఎ లోని గిరి జన శిక్షణ ఉపాధి కేంద్రం కా ర్యాలయంలో సమ ర్పించాల న్నారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకుతేదీ:06-04-2024 న ప్రవేశ పరీక్షకు అనుమతి కార్డు అందజేస్తారని తెలిపారు. విద్యార్థులకు గణితం, భౌతిక %డ% రసాయన శాస్త్రం సబ్జెక్టుల తో కూడిన ప్రవేశ పరీక్ష తేదీ: 08-04-2024 ఉట్నూర్ స్థానిక కొమరం భీమ్ ప్రాంగణంలో ని ర్వ హించనున్నారని పేర్కొన్నా రు. ప్రవేశ పరీక్ష లో ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు ఉచి తం గా కార్పొరేట్ కళాశాలలో ఎం పీ సీ ఇంటర్ ఐఐటీ-జేఈఈ శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచి త వసతి భోజన సౌకర్యం క ల్పించబడుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని గిరిజన విద్యా ర్థిని, విద్యార్థులు సద్వినియో గం చేసుకోవాలన్నారు.

# ఘనంగా యువ నాయకుడు కోర్రల మహేందర్ జన్మదినోత్సవ సంబరాలు

నార్నూర్ ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి ) యువ నాయకుడు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అన్నా భావు సాఠె కమిటీ అధ్యక్షుడు కోర్రల మహేందర్ జన్మదినోత్సవ సంబరాలు మండల కేంద్రంలో అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ శాలువతో సన్మానించి కేక్ కట్ చేశారు. సమాజ సేవలో అనునిత్యం కొనసాగుతు దీర్ఘాయుషు లభించాలని దీవించారు. వేడుకల్లో జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, మాజీ జడ్పీటీసీ బీరుజులాల్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, దళిత రత్న నర్సింగ్ మోరే, బాలాజీ కాంబ్లె, కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, %ఏణూా% చైర్మన్ దిగంబర్ ఆడే,పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, డైరెక్టర్ కాంతారావు దుర్గే, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఖాన్, సీనియర్ రిపోర్టర్ మహేందర్ దుర్గే, జిల్లాపల్లి తిరుమలేష్,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్, అవినాష్ ఆడే, బీసీ సంఘం నాయకులు గుంజ చిన్నయ, సయ్యద్ ఖాసీం,సిధ్దార్థ రాథోడ బర్కుంబే రాజు,తోగరే కిషోర్, దయానంద్ ఝాడే, రవికాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# విడీసీలకు ఎటువంటి అధికారిక గుర్తింపు లేదు

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**వసుళ్ళకు పాల్పడితే పోలీసు కేసులను నమోదు**

**ఇసుక ట్రాక్టర్ల వద్ద వసూళ్లకు, కళ్ళు దుకాణాల ఏర్పాటుకు వీడీసీలకు అధికారం లేదు**

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి) వీడిసిలు గ్రామ అభివృద్ధి పే రుతో ఎలాంటి వసూళ్లకు పా ల్పడరాదని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ఆదేశించారని ఆదిలా బా ద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలి పారు. బుధవారం డిఎస్పి కా ర్యాలయం నుండి ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, విడి సి లకు ఎలాంటి అధికారిక గు ర్తింపు లేదని తెలిపారు. విడీసీ లు గ్రామ అభివృద్ధి పేరుతో ఎ లాంటి వసూళ్లకు పాల్పడిన యెడల వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయబడతా యని హెచ్చరించారు. బేల మండలం సాంగిడి గ్రామం నందు జైనథ్ మండలం సాం గ్వి గ్రామాల నందు ఇసుక ట్రా క్టర్ల వద్ద డబ్బులు వసూలు చేసిన వీడీసీ లపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. విడిసి లు చట్ట వ్య తిరేకంగా ఇసుక ట్రాక్టర్ల వద్ద వ సూలు, కళ్ళు దుకాణాల ఏర్పాటుకు నిర్వహణకు అను మతులు, బెల్టు షాపుల నిర్వా హణకు అనుమతులు ఇవ్వ డం లాంటివి చేయకూడదని అదిలాబాద్ డిఎస్పీ తెలిపారు. కళ్ళు దుకాణాల అనుమతు లు ఎక్సైజ్ శాఖ వారు ఇచ్చిన తర్వాతనే నిర్వహించు కోవా లని తెలిపారు. విడిసి వారు అనుమతులు ఇచ్చినా చట్ట వ్యతిరేకం అని తెలిపారు.





# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

దండేపల్లి,ప్రజాజ్యోతి:బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో,ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి,బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 315 వ వర్ధంతి వేడుకలను దండేపల్లి మండల గౌడ సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి రవి గౌడ్ పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు పుల్ల లక్ష్మీ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడు పోడేటి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బోమ్మగోని రమేష్ గౌడ్, దండేపల్లి గ్రామ అధ్యక్షుడు తాళ్ళ కుమారస్వామి గౌడ్, గౌరవ సలహాదారుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మీ నారాయణ గౌడ్, నాయకులు గాజుల సత్యగౌడ్,తిరుపతి గౌడ్, చంద్రగౌడ్,మల్లగౌడ్ పాల్గొన్నారు.





# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

**చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి) ఉట్నూర్ మండల కేంద్రంలోని గంగన్నపేట కాలనీలో కొత్త మ హేందర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని ఖానాపూర్ నియోజ కవర్గ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జు పటేల్ బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీ ణ ప్రాంత ప్రజలతో పాటు మం డల వాసుల దాహార్తిని తీర్చేం దుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనియమని అన్నారు. ప్రతి ఒక్కరూ చలి వేంద్రాలను సద్వినియోగం చే సుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

# నారాయణ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు





**వాంకిడి, ఏప్రిల్ 02( ప్రజా జ్యోతి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని పలు గ్రామ పంచాయతీలు దొడ్డిగూడ, ధాబా, సవతి , బండకస, చిచ్చుపెల్లి నావేదరి,పలు గ్రామాలలో జై బాపు , జై భీం, జై సంవిధాన్ కార్యక్రమానికి కార్యక్రమం లో భాగంగా మండల అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఎఐసిసి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాజ్యాంగం మార్చాలనే కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ మార్చితే మైనారిటీలు హక్కులను కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలందరినీ చైతన్య పరుస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామానికి , ప్రతి వీధికి ప్రతి ఇంటికి వెళ్ళి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామని ఆయన చెప్పారు . కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రను తిప్పికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాడొకర్ అనిల్, గుర్నూలే మెంగజీ,దుర్గం జీవన్, జాడి సునీల్ కుమార్, వాడ్గురే సంతోష్, హనుమతు,చూనరకర్ శివాజీ, బోటేపెల్లి జైరాం, వాడై పండు, మస్సానే బాపూరావు,బెండరే మోతిరం,మండోకర్ మాలయ్య,గుర్నూలే ఆనంద్ రావు, మొహర్లే తిరుపతి, మండదే హన్మంత్, కొలె సదాశివ్, నీకోరే సంతోష్, కుర్సెంగ్ గంగారాం, నైతం ఏసుదాస్, మార్పత్తి సీతారాం,సిదం ఎస్ సోనేరావు, సిదమ్ సురేష్, భీం రావు, పండు, సామెల రమేష్, కొలె పాత్రు, ఆత్రం భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 02( ప్రజాజ్యోతి):** తెలంగాణలో అనుమతి లేని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ స్కీమ్ ద్వారా మొత్తం ఫీజులో 25 శాతం రాయితీ పొందేందుకు ఎల్ఆర్ఎస్ గడువును 30 ఏప్రిల్ 2025 వరకు పొడిగించడం జరిగిందని క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ జి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నమూనా ఫీజు లెక్కింపు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి మార్కెట్ విలువ ఎల్.ఆర్. ఎస్ కటాఫ్ 26 ఆగష్టు 2020 నాటికి మార్కెట్ విలువ నెట్ ప్లాట్ ఏరియా 300.00 500.00 200.00 చ.గ లేదా 167.22 చ.మీ,రెగ్యులరైజేషన్ ఛార్జీలు రూ. 13,378.00 ప్రో-రాటా ఓపెన్ స్పేస్ ఛార్జీలు రూ. 8,400.00 మొత్తం రెగ్యులరైజేషన్ ఛార్జీలు రూ. 21,778.00, 25శాతం రాయితీ రూ. 5,444.50, ఇప్పటికే చెల్లించిన మొత్తం రూ. 1,000.00 చెల్లించవలసిన మిగిలిన మొత్తం రూ. 15,333.5,0 మరిన్ని వివరాల కోసం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని కార్యాలయ సమయాలలో సందర్శించలని తెలిపారు. వెబ్ సైట్ %https: //lrs.telangana.gov.in/ ఫోన్ నెంబర్స్ కృష్ణమూర్తి వార్డు అధికారి -9676796967, భార్గవ్ సాయి, చైన్ మన్ -9000339901, అఖిల్, చైన్ మన్ -8328050109. ఎల్ఆర్ఎస్ -2020 స్కీమ్ కింద రూ. 1000 ప్రారంభ ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులు పై వెబ్ సైట్ లో పౌర లాగిన్ ద్వారా వారి దరఖాస్తు స్థితిని చెక్ చేసుకోవచ్చని ఇది కేవలం ఎల్ఆర్ఎస్-2020 స్కీమ్ కింద దాఖలు చేసిన దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుందని, కొత్త దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి అవకాశం లేదని పేర్కొన్నారు.

# అదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కి వాయుసేన గ్రీన్ సిగ్నల్

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు, తెలంగాణ ప్రజలందరి కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్ లో ఏర్పాటు చే య తలపెట్టిన పౌర విమానా శ్రయానికి భారత వాయుసేన (ఐఏఎఫ్) అంగీకారం తెలిపిన ట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకుముందు మామునూర్ ఎయిర్ పోర్టుకు అనుమతులు సాధించిన తెలంగాణ ప్రభు త్వం ఇప్పుడు ఆదిలాబాద్ ఎ యిర్ పోర్ట్ కు భారత ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు సాధించడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆరు నెలల స్వ ల్పవ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సా ధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కి న ఫలితమని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అదిలాబాద్ విమా నాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందు బాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధనకు (లేఖ సంఖ్య: 5608/ఎయిర్ పోర్ట్స్/2024, తేదీ: 18.12.2024) భారత వాయుసేన (ఐఏఎఫ్) వాయుసేన అధికారులు సు ముఖతవ్యక్తం చేయడంతో పాటు అక్కడ భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాన్ని పరిశీలి స్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. అంతేకాదు, తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేం దుకు కావాల్సిన అనుమతు లు మంజూరీ చేస్తున్నట్లు వా యుసేన అధికారులు లేఖ ద్వా రా తెలిపినట్టు ఆయన వివరిం చారు. ఈ విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి మరి యు ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జాయింట్ యూజర్ ఎ యిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయా లని వాయుసేన సూచించిన ట్టు తెలిపిన మంత్రి పౌర వి మానాల రాకపోకలకు అను వుగా రన్‌వే పునర్నిర్మాణం చేయడం, పౌర టర్మినల్ ఏ ర్పాటు, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ (విమానాలు నిల్చోవడానికి, మలుపులు తిరగడానికి మరి యు ఇతర విమానయాన కా ర్యకలాపాలకు ఉపయోగించే నిర్దిష్ట ప్రాంతం) వంటి ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పనులు చే యాల్సి ఉందని ఆయన తెలి పారు. ఇందుకు అవసరమైన భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ)కు సమకూర్చుకోవాలని వాయు సేన అధికారులు లేఖలో సూ చించినట్టు మంత్రి తెలియజే శారు. అంతేకాదు, ఎయిర్ పోర్ట్ కు అవసరమైన అన్ని అనుమతులు పొందేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిటెయిల్డ్ ప్రపోజ ల్స్ ను భారత వాయుసేనకు సమర్పించాలని కోరి నందున అందుకు సంబంధించిన తదు పరి కార్యాచరణను అధికారు లతో సమీక్షిస్తున్నామని, అతి త్వరలోనే అన్ని వివరాలతో కూడిన నివేదికను రూపొందిం చి కేంద్రానికి, సంబంధిత విభా గాలకు సమర్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలి పారు.తెలంగాణలో మొన్న మామునూర్, నేడు ఆదిలాబా ద్ ఎయిర్ పోర్టులకు అనుమ తుల మంజూరీలో సహకరిస్తు న్న ప్రధాని నరేంద్ర మోదీ కి, కేం ద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కి, రాష్ట్రంలో ఏయి ర్ పోర్ట్ ల ఏర్పాటుకు అండగా నిల బడుతున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మం త్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ న్యవాదాలు తెలిపారు.

## ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ప్రకారము 5 శాతం రాయితీ

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 02( ప్రజాజ్యోతి):** పురపాలక పరిపాలన శాఖ తెలంగాణ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆస్తి పన్నును 31 మార్చి 2025 వరకు పూర్తిగా చెల్లించినారో వారికి 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ముందస్తు చెల్లింపు చేసిన వారికి “ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్” స్కీమ్ ప్రకారము 5 శాతం రాయితీ (రిబేటు) చేసి ఆస్తి పన్ను చెల్లించుటకు వెసులుబాటు కల్పించినారని క్యాతన పల్లి మున్సిపల్ కమీషనర్ జి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలందరు తమ యొక్క ఆస్తి పన్నును ముందస్తుగా 02 ఏప్రిల్ 2025 నుండి 30 ఏప్రిల్ 2025 లోపు చెల్లించి ప్రభుత్వము వారు ఇచ్చు 5 శాతం రాయితిని పొందలని పేర్కొన్నారు. ప్రభుత్వము వారు కల్పించిన ఇట్టి సదావకాశమును సద్వినియోగ పరుచుకుని పట్టణాభివృద్ధికి తోడ్పడలని మున్సిపల్ కమీషనర్ పేర్కొన్నారు.

# దివ్యశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం



**నార్నూర్ ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి )** నార్నూర్ యందు దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో రాథోడ్ హీరా నాయక్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ మెగా క్రికెట్ టోర్నమెంట్ లో క్రీడాకారులు చురుకుగా పాల్గొన్నారు. 13 రోజులుగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్లో ప్రథమ బహుమతి పొందిన తాడే హడత్ను టీం బహుమతి 51 వేల రూపాయలు గెలుచుకుంది. అదేవిధంగా నార్నూర్ క్రికెట్ టీం రెండవ బహుమతి 25000 వేల రూపాయలు గెలుచుకున్నది. గెలుపొందిన క్రికెట్ టీం సభ్యులకు బుధవారం బహుమతులను ధారావత్ ప్రవీణ్ నాయక్ చేతులు మీదగా ప్రధానం చేయడం జరిగింది. బహుమతుల ప్రధాన అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ యువకులు చదువుతూ పాటు క్రీడలో కూడా రాణించాలని తెలియపరుస్తూ ముఖ్యంగా యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని క్రీడలలో గెలుపోటములు సహజమని తెలిపారు . యువకులు మానసికంగా దృఢంగా ఉండాలంటే శారీరకంగా దృఢంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని అందుకే యువకులు చదువుతోపాటు క్రీడల్లో ముందుండాలని తెలుపుతూ యువకులు క్రీడల్లో కూడా రాణించి మన నార్నూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని . క్రికెట్ నిర్వాహకులు ధారావత్ ప్రవీణ్ నాయక్ ని శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. కార్యక్రమంలో ,.దత్తారాం,సురేష్ ఆడే, దేవరావు లోకండే, సికిందర్, బిక్కు , సిద్ధు శ్రావణ్ గ్రామ ప్రజలు నార్నూర్ మండల ప్రజలు.యువకులు మరియు దివ్యశ్రీ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పదోన్నతి టీచర్లకు శిక్షణ

**అన్ని ఏర్పాట్లు చేసిన విద్యాశా ఖ**

**ఆదిలాబాద్ జిల్లాలో 532 మంది పదోన్నతి ఉపాధ్యాయు లు**

**ఈనెల 3,4 వ తేదీలలో నిర్వ హించనున్న రిసోర్స్ పర్సన్ లు**

**నాయకత్వ లక్షణాల పెంపు, పరిపాలన, అకాడమిక్**

**తదితర అంశాలపై అవగాహన**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఈనెల 3, 4 తేదీలలో జిల్లాస్థాయి శిక్షణ ఇచ్చేందుకు అదిలాబాద్ జిల్లా విద్యాశాఖ పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసింది. 2024 వ విద్యా సంవత్సరంలో అదిలాబాద్ జిల్లాలో భారీగా ఉపాధ్యాయులు పదోన్నతి పొందారు. తెలుగు -116, హిం దీ -95, ఆంగ్లము- 38, గణిత ము- 33, భౌతిక శాస్త్రము 36, జీవశాస్త్రము - 26, సాంఘిక శాస్త్రము - 47, ఫిజికల్ ఎద్యు కేషన్ లో 50 మంది టీచర్లు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందారు. గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా -43 మంది ఉపాధ్యాయులు,ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా - 48 మంది ఉపాధ్యాయులు పదో న్నతి పొంది పని చేస్తున్నారు. మొత్తం 532 మంది ఉపాధ్యా యులు పదోన్నతి పొంది పని చేస్తున్నారు. అదిలాబాద్ జిల్లా లో 532 మంది ఉపాధ్యాయు లకు శిక్షణ ఇవ్వనున్నారు.

**శిక్షణ కేంద్రాలు ఇవే....**

ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 6 కేంద్రాలలో శిక్షణ కేంద్రాలను విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. తెలుగు ఉపాధ్యాయులకు ప్ర భుత్వ ఉన్నత పాఠశాల మ హాలక్ష్మి వాడలో, హిందీ మరి యు సాంఘిక శాస్త్ర టీచర్లకు ప్రభుత్వ హిందీ ఉన్నత పాఠ శాల తీర్పెల్లి లో, ఆంగ్లము మరియు గణితం టీచర్లకు ప్రభుత్వ బాలికల ఉన్నత పా ఠశాలలో, భౌతిక శాస్త్రము మరియు జీవశాస్త్ర టీచర్లకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ - 1 లో, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లకు జిల్లా విద్యా శిక్షణ సంస్థ ( డైట్ కళా శాలలో) మరియు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానో పాధ్యాయు లకు బాలక్ మందిర్ లో ఏ ర్పాటు చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ తెలిపారు.

**ఈ అంశాలపై శిక్షణ..**

ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యా యులకు నాయకత్వ లక్షణాల పెంపు, పాఠశాలల నిర్వహణ, పరిపాలన, అకాడమిక్, మ ధ్యాహ్న భోజనము నిర్వహణ తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్ లు శిక్షణ ఇవ్వనున్నా రు. పాఠ్య పుస్తకాల వినియో గం. తరగతి గదిలో టీచింగ్, లర్నింగ్, ప్రాక్టీస్, ఐసీటీ పరిక రాలు, అకాడమిక్ స్టాండర్డ్స్, అభ్యసన సామర్థ్యాలు, వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక, యూనిట్ ప్రణాళిక తదితర విషయాల గురించి వివరించ నున్నారు.

**అన్ని ఏర్పాట్లు చేశాం....**

ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆదిలాబాద్ జిల్లా ప్రిన్సి పాల్ డాక్టర్ ఎ రవిందర్ రెడ్డి తెలిపారు.జిల్లాలో ఆరు పాఠ శాలలో శిక్షణకు ఏర్పాట్లు పూ ర్తి చేశామన్నారు. అనుభవ జ్ఞులైన రిసోర్స్ పర్సన్ చే ఉద యం 09:30 నుంచి సాయం త్రం 04:30 గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందని అన్నారు. శిక్షణ కేంద్రాలలో అన్ని వసతు లు కల్పిస్తున్నామని, జిల్లాను గు ణాత్మకంగా అభివృద్ధి చే యడంలో విద్యాశాఖ అన్ని ఏ ర్పాట్లు చేస్తుందని అన్నారు. ఉ పాధ్యాయులు తమకు సంబం ధించిన పాఠ్య పుస్తకాలతో శిక్ష ణ కు హాజరు కావాలని కోరారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది: పోలీస్ కమీషనర్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా కమిషనరేట్ కార్యాలయంలో అభినందించి పదోన్నతి పొందిన వారికి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని పోలిస్ కమిషనర్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారుఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్ ,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ ఐఐసిపై కేంద్ర మంత్రికి పిర్యాదు చేసిన ఎంపీ నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 2, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేంద్ర సింగ్ హుడా కి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్,ఎంపీలు ఈటెల రాజేందర్, డి.అరవింద్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డి కె అరుణ, రఘునందన్ రావు తో కలసి గోదావర్మన్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన టిఎస్ ఐఐసి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతి పొందకుండా లేదా అవసరమైన పర్యావరణ ప్ర భావ అంచనాను నిర్వహించ కుండా చట్టవిరుద్ధంగా చెట్లను తొలగించింది. అటవీ సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని వాటిని వెంటనే నిలిపియాలని కోరారు.





## పరామర్శించిన ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్

**మందమర్రి, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** మందమర్రి: పట్టణానికి చెందిన సాయి కృష్ణ కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్ పరామర్శించారు. బాల్మూర్ వెంకట్ వద్ద పి.ఎ.గా విధులు నిర్వర్తిస్తున్న సాయి కృష్ణ తల్లి రమ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. రమ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్ సాయి కుటుంబాన్నికి అండగా ఉంటానని చెప్పారు. తల్లిని కోల్పోవడం తీర్చని లోటు అని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు బహుజనులకు ఆదర్శ మార్గాలు

**ఆసిఫాబాద్: మార్చ్ 2 ప్రజాజ్యోతి:** తెలంగాణ బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో బహుజనుల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయ సాధనకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 2న జరుగు ఆయన వర్ధంతి వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన మహోన్నత జీవన ప్రయాణాన్ని, పోరాట స్ఫూర్తిని స్మరించుకునే అనుపమమైన సందర్భంలో బహుజనులు అందరు పాలుపంచుకోవాలని కోరారు. 1650లో జనగామ జిల్లా రఘునాథపల్లిలోని ఖిలాషాపూర్ గ్రామంలో గౌడ వంశంలో పుట్టిన ఈ ధీరుడు, సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. చిన్ననాటి నుండే అన్యాయాలపై తిరుగుబాటు భావాన్ని పెంపొందించుకుని, బహుజన సమాజంపై జరిగిన అన్యాయాలు, అణచివేతలు చూసి పోరాటం చేసే సంకల్పాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. 1675లో ప్రథమంగా 12 మంది సహచరులతో కలిసి తిరుగుబాటు సాగించగా, అతని న్యాయపరమైన పోరాటానికి మద్దతు పెరిగి, వేలాది మంది ఆయనను అనుసరించారని తెలియజేశారు. ఇటువంటి ధైర్యశాలి, బహుజనుల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని, అందరు ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్ దౌత్రే గారు,జాయింట్ కలెక్టర్ శ్రీ డేవిడ్,డిపిఓ శ్రీ బిక్షపతి గౌడ్,బీసీ కార్పొరేషన్ ఈడీ సజీవన్,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్, గౌడ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎక్స్ ఎంపీపీ బొమ్మన బాలేశ్వర గౌడ్, బీసీ సంఘం ప్రెసిడెంట్ రూప్నర్ రమేష్, గౌడ సంఘం మహిళా ప్రెసిడెంట్ అన్నపూర్ణ అరుణ మురళి గౌడ్, గురునాథం బాబు గౌడ్, రెబ్బెన గీతా సొసైటీ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కిష్ట గౌడ్, గౌడ సంఘం నాయకులు మోడ%శీ% చిరంజీవి గౌడ్, మడ్డి శ్రీనివాస్ గౌడ్, బొమ్మెన ప్రసాద్ గౌడ్ , మోడెమ్ తిరుపతి గౌడ్ ,బొమ్మిన రాము గౌడ్, రెబ్బెన గీతా సొసైటీ నాయకులు ఎం సుదర్శన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.